

ఎమ్మెల్యే పల్లాను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ బచ్చన్నపేట మండల నాయకులు

## ఎమ్మెల్యే పల్లాకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



పల్లాను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

జనగామ, జూన్ 24 (నమస్తే తెలంగాణ) /బచ్చన్నపేట/ జనగామ రూరల్ : ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని దేవుడిని ప్రార్థించానని ఎర్రబెల్లి చెప్పారు. ఆయన బీఆర్ఎస్ దేవరుప్పుల మండల నాయకులు పల్లా సుందరరామిరెడ్డి తదితరులు ఉన్నారు. మరోవైపు రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేశ్, జనగామ పట్టణ నాయకులు జూకంటి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, మహ్మద్ యాకూబ్ పాషా, మహ్మద్ ఆరీఫ్, ఇమ్మడి జితేందర్‌రెడ్డితోపాటు పలువురు ముఖ్య కార్యకర్తలు హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యేను పరామర్శించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బచ్చన్నపేట మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పరామర్శించారు. పల్లా త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, మాజీ జడ్పీటీసీ వేముల స్వప్నసాగర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనుకయ్యగౌడ్, నాయకులు గూడ సిద్ధారెడ్డి, కిష్టయ్య, కోనేటి స్వామి, వెంకట్‌రెడ్డి, మధుప్రసాద్, కనకయ్య, నర్సిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్, పంజాల శ్రీధర్, ఐలయ్య, ఆజాం, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, నవీన్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, వినయ్‌కుమార్, శ్రీనివాస్, రాజుగౌడ్, కరుణాకర్‌రెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, షబ్బీర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు**

జనగామ ఎమ్మెల్యే పల్లా త్వరగా ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతూ సర్పంచ్‌ల ఫోరం జనగామ మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద నేతృత్వంలో యాదాద్రి జిల్లా భువనగిరిలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సానబోయిన శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, వంగాల శంకర్, ముక్క రాజయ్య, గండి ప్రవీణ్‌కుమార్, బానోత్ జయరాం నాయక్, లచ్చిరాం నాయక్, కృష్ణారెడ్డి, వజ్జ పరశురాములు పాల్గొన్నారు.



భువనగిరిలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ సర్పంచులు

## ఒకే సామాజిక వర్గానికి సీఎం రేవంత్ వత్తాసు

లింగాలఘనపురం, జూన్ 24 : సీఎం రేవంత్‌రెడ్డి ఒకే సామాజిక వర్గానికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరన్న విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన అసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ తరపున క్రికెటర్ గొంగిడి త్రిష, అగసర నందిని పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన త్రిషకు రూ.కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, రజక సామాజిక వర్గానికి చెందిన నందినిపై వివక్ష చూపారని విమర్శించారు. ఇప్పటికైనా ఆమెకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కొలిపాక రాములు, దేవరకొండ అశోక్, దేవరకొండ అజిమ్, నరసయ్య, కాసర్ల యాకలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

## దర్గాను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

తరిగొప్పుల, జూన్ 24: మండలంలోని అంకుషాపూర్‌లో దర్గాను కూల్చి వేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ అంకుషాపూర్‌లో తమ తాత చిలివేరు నాగయ్య రోడ్డు పక్కన 40 సంవత్సరాల క్రితం సర్వే నంబర్ 56లో దర్గాను నిర్మించారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొందరు సోమవారం అర్ధరాత్రి భూకబ్జా చేసి కూల్చి వేశారన్నారు. అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సర్టిఫికెట్స్ పోయినవి**

★నేను కుక్కముడి రఘు, తండ్రి: కుక్కముడి రవి, నివాసం: 35-6-561, 100 ఫీట్ల రోడ్, అమరావతినగర్, హన్మకొండ. నా యొక్క 10th, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ భవానినగర్ జిరాక్స్ షాప్ నుండి కాజీపేట వెళ్ళుచుండగా పోయినవి. Certificate : 10th Roll No. 1331107556, Inter Reg.No.:1520224223 సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికినచో దయచేసి సంప్ర: సెల్ : 9177418226.

NTW-000

**BUSINESS OFFER**

★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.

NT-325295

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## యువకుడికి తీవ్రగాయాలు

జఫర్‌గఢ్, జూన్ 24 : మండల కేంద్రం శివారు నల్లబండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సాగరం గ్రామానికి చెందిన కత్తుల సాంబరాజు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. సాంబరాజు మంగళవారం దమ్మన్నపేటకు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా నల్లబండ సమీపంలో అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో సాంబరాజు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దేవరుప్పుల, జూన్ 24: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కడవెండిలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కడవెండికి చెందిన బొందుగుల కొండయ్య(57) మూడు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన గణేశ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై దేవరుప్పుల నుంచి కడవెండికి వస్తున్నారు. సీతారాంపురం మూలమలుపు వద్ద కారు ఢీకొట్టింది. దీంతో కొండయ్య తీవ్రంగా గాయపడగా హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చేర్చారు. చికిత్స పొందుతూ మంగళవారం కొండయ్య మృతి చెందాడని స్థానికులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత

- ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.48 వేలు వ్యయం
- గోదావరి ఇసుకకు సిండికేట్ అయిన లారీ యజమానులు
- ఇతరులు విక్రయించకుండా అడ్డుకుంటున్న వైనం



తానేధార్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు



ట్రాక్టర్‌లో తరలిస్తున్న లోకల్ ఇసుక

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లబ్ధిదారులకు ఇబ్బందికరంగా పరిణమించింది. నిరుపేదలకు పక్కా ఇల్లు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఇంత వర కు బాగానే ఉన్నా ఇంటి నిర్మాణం కోసం లోకల్‌గా లభించే ఇసుకకు సుమారు రూ.48 వేల వరకు, గోదావరి ఇసుకను వినియోగిస్తే రూ.64 వేల వరకు లబ్ధిదారులు భరించాల్సి వస్తున్నది. గ్రామాల్లోని వాగుల్లో అక్రమంగా ఇసుకను తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటగా, ట్రాక్టర్ యజమానులతో గొడవలు జరుగుతున్నాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుక రవాణాను కట్టడి చేసింది. దీంతో నిరుపేదలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి లోకల్‌గా లభించే ఇసుకకు ఒక రోజులో ఒక ట్రాక్టర్‌కు మూడు గంటల సమయం అనుమతి ఇచ్చారు. ఈ సమయం సరిపోక లబ్ధిదారులకు ఇసుకను అందించలేక పోతున్నామని ట్రాక్టర్ యజమానులు చెబుతున్నారు. ట్రాక్టర్‌కు సుమారు 5 గంటల సమయం ఇస్తే బాగుంటుందని వారు సంబంధిత అధికారులకు సూచిస్తున్నారు. లోకల్‌గా లభించే ట్రాక్టర్ ఇసుకకు రూ.6 వేల నుంచి రూ.6,500 వరకు తీసుకుంటున్నారు.

**సిండికేట్‌గా మారిన లారీ యజమానులు**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన సుమారు 45 మంది లారీ యజమానులు సిండికేట్ అయ్యారు. వీరి వద్ద మాత్రమే గోదావరి ఇసుకను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన లారీ యజమానులు అక్కడి వరకు పర్మిట్ తీసుకుని నియోజకవర్గంలో గోదావరి ఇసుకను అమ్మకుండా అడ్డుకుంటున్నారు. వీరు ప్రత్యేక వాహనంలో తిరుగుతూ ఇతరులు గోదావరి ఇసుకను విక్రయించకుండా గొడవలకు దిగుతున్నారు. లోకల్‌గా లభించే ట్రాక్టర్ ఇసుకకు రూ.6 వేలు తీసుకుంటుండగా, లారీల యజమానులు ట్రాక్టర్ గోదావరి ఇసుకకు రూ.8 వేల వరకు వసూలు చేస్తున్నారు. దీంతో ఒక్కో ఇంటికి సుమారు 8 ట్రాక్టర్లకు అదనంగా రూ.16 వేలు భారం పడుతున్నది. ధాన్యం, పొగాకును తరలించేందుకు మా లారీలు కావాలంటున్నారు తప్ప ఇసుకకు అవసరం లేదా అని లారీల యాజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ లారీలను హైదరాబాద్‌లో తిరగకుండా అక్కడి వారు అడ్డుకుంటున్నారని, అందుకే హైదరాబాద్ లారీలు ఇక్కడ ఇసుకను విక్రయించకుండా అడ్డుకుంటున్నామని వారు తెలిపారు.

**ఇసుక లారీలను అడ్డుకుంటే చర్యలు : తహసీల్దార్**

ప్రభుత్వ అనుమతితో, చలాన్ కట్టి తీసుకొస్తున్న గోదావరి ఇసుకను ఎవరైనా, ఎక్కడైనా అమ్ముకోవచ్చని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎవరిని, ఎవరు అడ్డుకునే హక్కులేదని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతితో ఇసుకను అమ్ముకునే వారిని అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



విద్యార్థులతో అర్జుల సంపత్‌రెడ్డి

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

తరిగొప్పుల, జూన్ 24: మండలంలోని అబ్దుల్ నాగారంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి మంగళవారం క్రీడా దుస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం వీరస్వామి, ఏఏపీసీ చైర్మన్ సుంకరి పారిజాత, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, సుదర్శన్‌బాబు, రాజు, మధు, సుజాత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లబ్ధి కోసమే 'రైతుభరోసా'



బచ్చన్నపేటలో మాట్లాడుతున్న ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట, జూన్ 24 : గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ సర్కారు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే 'రైతుభరోసా'లో నిధులు విడుదల చేసిందని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, మహాలక్ష్మి పథకంలో పేద మహిళకు నెలకు రూ.2500, ఆసరా పింఛన్ల మొత్తాన్ని రెట్టింపు చేసి ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఏటా రెండు సార్లు రైతుబంధు పథకంలో పంట పెట్టుబడి సాయం అందించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు రైతుభరోసా నిధులు ఎగ్గొట్టిందని విమర్శించారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఏ ఒక్క చెరువు, కుంట ఎండిపోకుండా గోదావరి జలాలతో నింపారని రమణారెడ్డి వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏ ఒక్క చెరువులో చుక్క నీరు లేక ఎండిపోయినా నింపడం లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, నాయకులు కాపర్తి హరిప్రసాద్, బాలచందర్, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, గుర్రాల అనిల్‌రెడ్డి, పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ఎత్తిపోతల పనులు త్వరగా పూర్తి చేయాలి

**సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, జూన్ 24 (నమస్తే తెలంగాణ) : దేవాదుల ఎత్తిపోతల పథకం పనులతో పాటు అశ్వారావుపేట కుడి ప్రధాన కాల్వ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. మంగళవానం కలెక్టరేట్‌లో దేవాదుల ఎత్తిపోతల పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. 20 డిస్ట్రిబ్యూటరీస్‌తో పాటు సబ్ మైనర్స్‌లో కూడా పూడికతీత, జంగల్ క్లియర్ చేయాలని కోరారు. అశ్వారావుపల్లి కుడి కాల్వ పనులు ఆశించిన స్థాయిలో జరగడంలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 20ఎల్ కెనాల్ పరిధిలో 14 వేల ఆయకట్టు ఉందన్నారు. నెలరోజుల్లో 1ఎల్ నుంచి 20ఎల్ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్‌ఘనపూర్ నుంచి నవాబ్‌పేట ప్రధాన కాల్వలో 10 డిస్ట్రిబ్యూటరీస్ ఉన్నాయని, వాటిలో 1ఎల్ ఉప్పుగల్, తిమ్మంపేట, 2ఎల్ సముద్రాల, నారాయణపురం, సూరారం వరకు 4ఎల్‌లో కూడా పూడిక తొలగించాలని ఆయన కోరారు. 4ఎల్‌లో షెటర్ మూసి నవాబ్‌పేట అప్రోచ్ ఛానల్ క్లీన్ చేయడం సహా ప్యాకేజీ 1, 2, 3 వెంటనే పూర్తి చేయాలన్నారు. మల్లన్నగండి కుడి ప్రధాన కాల్వ ద్వారా ఈ సీజన్‌లో నీరు ఇవ్వాలని, దేవాదుల ఫేజ్ 1, 2, 3లో పూర్తి స్థాయిలో పంపింగ్ చేయాలని కడియం ఆదేశించారు. సమ్మక్క సారలమ్మ బ్యారేజ్‌లో లిఫ్ట్ చేయడానికి సరిపోను నీటి లభ్యత ఉందని, పంపు హౌస్‌ల మెయింటనెన్స్ ఎప్పటికప్పుడు సరిచేసుకొని డిమాండ్‌కు ముందే పంపింగ్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసి ముందుగానే రిజర్వాయర్లు నింపి పెట్టుకోవాలన్నారు. ధర్మసాగర్ నుంచి నీటి డిస్ట్రిబ్యూషన్‌పై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ధర్మసాగర్, స్టేషన్‌ఘన్‌పూర్, నవాబ్‌పేట, అశ్వారావుపల్లి రిజర్వాయర్లను 20 రోజుల్లో నింపాలని కోరారు. ధర్మసాగర్ నార్త్, సౌత్ కెనాల్స్ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు చేరాలని సూచించారు. అనంతరం కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా స్పెషల్ డ్రైవ్‌గా చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సీఈ అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి



కుమారస్వామిని సన్మానిస్తున్న నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24 : తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చేర్పించాలని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. మండలంలోని పాంనూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న సిరికొండ కుమారస్వామి తను పనిచేస్తున్న పాఠశాలలోనే తన ముగ్గురి పిల్లలను చదివిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కుమారస్వామిని అభినందిస్తూ ఈ నెల 19న 'ఈ ఉపాధ్యాయుడు అందరికీ ఆదర్శం' శీర్షికతో నమస్తే తెలంగాణలోలో కథనం వెలువడింది. దీనికి స్పందించిన బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యూనస్, జనసేన విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మునిగాల పవన్ ఉపాధ్యాయుడు కుమారస్వామిని సన్మానించారు. వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్నా వారి పిల్లలను చేర్పించడం లేదన్నారు. కుమారస్వామి 24 ఏండ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తమ ముగ్గురి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారు కోరారు. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జనగామ చౌరస్తా, జూన్ 24 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి డీ ఫ్లోరెన్స్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్‌లో 'నషా ముక్త భారత్ అభియాన్' పేరిట మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్లోరెన్స్ మాట్లాడుతూ ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో పాటు చదువులో ప్రతిభకనబర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌసియా బేగం, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్, పెన్నుల పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 24 : డివిజన్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు తుమ్మనపల్లి అరుణా రవికిరణ్ మంగళవారం వాటర్ బాటిల్స్, పెన్నులు పంపిణీ చేశారు. వాసవీ వనితా ప్లాటినం క్లబ్ సభ్యురాలు తుమ్మనపల్లి అరుణా రవికిరణ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా 150 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, 200 మంది విద్యార్థులకు పెన్నులు అందించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మిసరగండ్ల సంపత్‌కుమార్, క్లబ్ అధ్యక్షురాలు గన్ను కళావతి, కార్యదర్శులు పోకల స్వర్ణమంజుల, కోశాధికారి గన్ను జయలలిత, వాసంతి, వర్షిత పాల్గొన్నారు.



విద్యార్థులతో తుమ్మనపల్లి అరుణారవికిరణ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

కొడకండ్ల, జూన్ 24 : గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మక్కపల్లి, పెద్దబాయి తండ, రామన్నగూడెం, బోడోని కుంట తండ, చెరువు ముందు తండ, మొండ్రాయి, గిర్నితండ మైదాం చెరువు తండ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. రామోజీ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట మీదుగా ఉత్తర భారతానికి స్పెషల్ రైళ్లు

కాజీపేట, జూన్ 24 : ఉత్తర భారతదేశానికి కాజీపేట మీదుగా పలు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సుబేదార్‌గంజ్ – చర్లపల్లి – సుబేదార్‌గంజ్ రైల్వే స్టేషన్ మధ్య, మరో రైలు యశ్వంతపూర్–యోగ్‌నాగరి రిషికేశ్ – యశ్వంతపూర్ మధ్య నడుపుతున్నట్లు చెప్పారు. సుబేదార్‌గంజ్ నుంచి 04121 నంబర్‌తో ప్రత్యేక రైలు ఈ నెల 26 నుంచి జూలై 31వ తేదీ వరకు ప్రతి గురువారం మధ్యాహ్నం 3.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. అదే రైలు చర్లపల్లిలో 04122 నంబర్‌తో ఈ నెల 28 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ప్రతి శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరి సుబేదార్‌గంజ్‌కు ఆదివారం ఉదయం 10 గంటలకు చేరుకుంటుందన్నారు. ఈ స్పెషల్ రైలు రాకపోకల్లో ఫేత్‌పూర్, గోవిందపురి, పోఖ్రాన్, ఓరల్, వీరంగాన లక్ష్మీభాయి, బీన, రాణి కమలాపాటి, ఇటార్సీ, జుజ్జార్‌పూర్, నాగపూర్, బల్లార్షా, సిర్‌పూర్ కాగజ్ నగర్, మంచిర్యాల్, పెద్దపల్లి, కాజీపేట రైల్వే స్టేషన్లలో ఆగుతుందన్నారు. అదే విధంగా 06597 నంబర్‌తో మరో ప్రత్యేక రైలు ఈ నెల 26, జూలై 3వ తేదీన ఉదయం 7 గంటలకు యశ్వంతాపూర్‌లో బయలుదేరి శనివారం ఉదయం 10.20 గంటలకు యోగ్ నగరీ రుషికేశ్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 06598 నంబర్‌తో ఈ నెల 28, జూలై 5వ తేదీన సాయంత్రం 17.55 గంటలకు బయలుదేరి సోమవారం రాత్రి 19.45 గంటలకు యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు.

## రైతుల అభ్యున్నతికే సంక్షేమ పథకాల అమలు

లింగాలఘనపురం, జూన్ 24 : రైతుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రైతుభరోసాలో రూ.9 వేల కోట్లు అందించిందన్నారు. మంగళవారం మండలంలోని బండ్లగూడెం రైతువేదికలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో జరిగిన ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషాతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని రైతులకు రూ.21 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేశామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించామన్నారు. అనంతరం మండలంలోని తొమ్మిది మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు, ఎంఎంసీ డైరెక్టర్ నీలం మోహన్, సొసైటీ చైర్మన్ మల్గ శ్రీశైలం, మాజీ జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, పోకల శంకరయ్య, విండో డైరెక్టర్ గుర్రం బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.



మోడల్ స్కూల్‌లో నాణ్యత లేని భోజనాన్ని చూపుతున్న నాయకలు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


రఘునాథపల్లి, జూన్ 24: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లవకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వెల్దిలోని మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. హాస్టల్‌లోని భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో మౌళిక సధుపాయాలు కల్పించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్యూరిఫైయర్ వెంటనే మరమ్మతులు చేయించి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు ఉదయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యా, శివకృష్ణ, అరుణ్, సోమరాజు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

పాలకుర్తి, జూన్ 24: పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి రూపాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపురంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమావేశం నిర్వహించారు. రూపాదేవి మాట్లాడుతూ రేషన్ కార్డులు, బ్యాంక్ అకౌంట్లు, పెన్షన్, పీఎం కిసాన్, ప్రధాన మంత్రి జనశ్రీ, బీమా యోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సమావేంలో ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, పశు వైద్యాధికారి ఆశోక్‌రెడ్డి, ఏపీవో అంబాల మంజుల, ఏఈవో మహేశ్, పంచాయతీ కార్యదర్శి గణేశ్ పాల్గొన్నారు.

## రేపు కలెక్టరేట్‌లో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, జూన్ 24 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించడానికి ఈ నెల 26వ తేదీ ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పీ సాహితి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌కు చెందిన నవత ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో ఆఫీసర్, సీనియర్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్ అండ్ ఆపరేషన్స్, హెచ్ ఆర్), ట్రైనీ హార్డ్‌వేర్ టెక్నీషియన్, మెకానిక్ హెల్పర్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్ పోస్టుల నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ లేదా ఇంటర్, ఐటీఐ, బీటెక్, ఎస్సెస్సీ చదివి ఉండడంతో పాటు 18 నుంచి 30 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్స్, బయోడేటాతో కలెక్టరేట్‌కు సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు ఉపాధి కల్పన అధికారి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జే గీత, సెల్ నంబర్ 7995430401లో సంప్రదించాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు కూడా ఈ జాబ్ మేళాకు హాజరుకావొచ్చని తెలిపారు.



వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న డాక్టర్లు

## వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

తరిగొప్పుల, జూన్ 24: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ నేతృత్వంలో మండలంలోని అబ్దుల్‌నాగారంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ ఇన్‌చార్జిలు వినేష్, వెంకట్, ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల జబ్బులకు సంబంధించి చికిత్స అందించినట్లు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జనగామ చౌరస్తా, జూన్ 24 : విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జనగామ ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో జనగామ అర్బన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు 'యాంటి డ్రగ్స్'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఎస్పీ చేతన్ నితిన్, విశిష్ట అతిథిగా అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి హాజరయ్యారు. ఏఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తులపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు, బిస్కెట్లు, ఇతర తిను బండారాలు తీసుకోవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులుగా తయారయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు చదువులో ఉత్తమప్రతిభకనబర్చాలని తెలిపారు. అనంతరం విద్యార్థులందరి చేత యాంటి డ్రగ్స్‌కు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం జైమోన్ థామస్, ఎస్సై రాజేశ్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.